## ఘనంగా విశ్వశాంతి యాగం

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవాలయంలో బుధవారం 9వ విశ్వశాంతి యాగము ఘనంగా నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు శ్యామ్‌కుమార్, మహేశ్‌కుమార్‌ల మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతి యాగము నిర్వహించారు. లోకకళ్యార్థం ప్రతి నెలా మాస శివరాత్రి రోజు విశ్వశాంతి యాగము నిర్వహిస్తున్నామని దాతలు సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్ కోరారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో మల్లిఖార్జునస్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కొండల రమేశ్‌రెడ్డి రూ.5 వేలు, ఓమ కాళేశ్వరరావు వెయ్యి రుపాయలు చొప్పున అన్నప్రసాద వితరణకు ఆర్థికసాయం అందజేశారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ముంపు బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం

**పెద్దేముల్, జులై 23, ప్రభాతవార్త:** ఇటివల కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు - జహీరాబాద్ ప్రధాన మార్గములో ఉన్న ఇందూరు వద్ద బ్రిడ్జ్ వెడల్పు తక్కువగా ఉండటంతో పాటు పిచ్చిమొక్కలు మొలవడంతో వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో పెద్దేముల్ మండలం ఇందూరు ఎస్‌సి కాలనీలోని సుమారు 15 ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది, దీంతో అప్రమత్తమైన అధికారులు బుదవారం సహాయక చర్యలు చేపట్టారు. మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల నరేందర్ తదితరులు జేసిబి సహాయంతో నాలాలోని పిచ్చిమొక్కలను తొలగించి వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్బంగా తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్ మాట్లాడుతూ భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



## గొట్లపల్లిలో
# దారుణ హత్య

**కన్న తండ్రిని కడతేర్చిన కుమారుడు**

**హత్య జరిగిందని 100కి సమాచారం ఇచ్చి పరారీ**

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**పెద్దేముల్, జులై 23, ప్రభాతవార్త:** పున్నామ నరకం నుంచి కడతేర్చాల్సిన ఓ వ్యక్తి తన తండ్రిని దారుణంగా హతమార్చాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గొట్లపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గొట్లపల్లి గ్రామానికి చెందిన తలారి హన్మంతు (70)కు భార్య, ఐదుగురు కొడుకులు ఉన్నారు. హన్మంతుకు 10 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. కొద్ది రోజుల క్రితం నుంచి పక్షవాతం వ్యాధితో మంచానికే పరిమితమియ్యాడు. ఆయన భార్య నర్సమ్మ కూడా వయసుపైబడటంతో ఇంటి వద్దనే ఉంటోంది. హన్మంతు మూడవ కుమారుడైన రవి భార్య ఐదు సంవత్సరాల క్రితమే మృతిచెందింది. ఆయనకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. వారి ద్దరు తాండూరులో తమ పెదనాన్న ఇంటి దగ్గర ఉంటు న్నారు. రవి మాత్రము గొట్లపల్లిలో తండ్రి వద్దే ఉంటూ సేవలు చేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి రవి తన ఇంట్లో



తలారి హన్మంతు మృతదేహం

# నాణ్యతకు నీళ్లు!

*తండాల రహదారి అభివృద్ధిలో నిర్లక్ష్యం*

*రూ.92.8లక్షలతో చేపట్టిన పనులు*

*క్వాలిటీ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ శూన్యం*

*కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రహదారి నిర్మాణం*

*వరద తాకిడికి కొట్టుకుపోయిన లోతట్టు వంతెన*

*పునరావృతం కాకుండా రిటర్నింగ్ వాల్ నిర్మిస్తాం : ఎఇ*

**బొంరాస్‌పేట్, జూలై 23, ప్రభాతవార్త:** మండల పరిధిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అభివృద్ధి ప నుల నాణ్యత డొల్లగా మారింది. మదన్ పల్లి తండా నుండి పరిగి మండలం ఇబ్రహీంపూర్ తండా వరకు 1.5 కిలోమీటర్లలో చేపట్టిన రహదారి నిర్మాణ ప నులు ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. రహదారి నిర్మాణానికి గత ఏడాది ప్రభుత్వం 92.8లక్షల రూపాయలను షెడ్యూల్డు తెగల ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ బిటి రోడ్డు ప నుల ు ప్రారంభించాడు. ఇందులో భాగంగా గత మూడు నెలల కిందట అట్టడుగు స్థాయి వంతెన ను నిర్మించారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వంతెన పై వేసిన సీసీ, అప్రోచ్ రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో వంతెన ప్రక్కన ఇరువైపులా రహదారి తెగి పోవడంతో తండా వాసులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బీటి నిర్మాణాని కై రహదారి పై కంకర పరచి 6 నెలలు అవుతున్నా ప నులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నడని స్థానికులు మండిపడుతున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. నిబంధనల మేరకు కాంట్రాక్టర్ ప నులు చేస్తున్నాడా లేదా అని పర్యవేక్షించాల్సిన సంభందిత శాఖ ఏఈ స్వామి ఉదాసీన వైఖరితో ఉన్నారన్నారు. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతా నత్త నడకన రహదారి నిర్మాణ ప నులు చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల ప్రజా ధనం వృధా అవుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంభందిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాలపై గిరిజన సంక్షేమ శాఖ ఏఈ స్వామిని వివరణ కోరగా.. నాణ్యత తోనే వంతెన నిర్మాణం జరుగుతోందని, నీటి ప్రవాహ వత్తిడి కారణమగా వంతెన మొదట చివరన మాత్రమే 10 మీటర్ల మేర అప్రోచ్ రోడ్డు ధ్వంసం అయ్యిందని తెలిపారు. ఇకపై నీటి ప్రవాహ ఒత్తిడికి వంతెనకు ఎలాంటి నష్టం జరుగకుండా రిటర్నింగ్ వాల్ నిర్మించనున్నట్టు వివరించారు.



మదన్‌పల్లి దగ్గర నిర్మిస్తున్న అట్టడుగు వంతెన పై కొట్టుకొని పోయిన సిసి అప్రోచ్ రోడ్డు

# అన్నలా అండగా ఉంటా

**గత పాలకులు మీతో కంట తడిపెట్టించారు**

**మేం వెలుగులు నింపుతాం- మీ సమస్యలు అసెంబ్లీలో చర్చిస్తా**

**ఆర్టీసీ కార్మికులకు ఎమ్మెల్యే శంకర్ భరోసా**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 23 :** ఆర్టీసీ ఉద్యోగులకు సోదరుడిలా అండగా ఉంటా.. వారిచే సంబరాలు చేయిస్తా.. కానీ నియోజక వర్గంలో అన్ని గ్రామాలకు బస్సులు నడ పండి.. అదే మీరు నాకు ఇచ్చే కానుక అం టూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్టీసీ అధికారులకు సూచించారు. పట్ట ణం లోని ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన సంబ రాల లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ డిపోలలో సంబురాలు చేసుకునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువ చ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇది సాధ్యపడిందని అన్నారు. తెలంగాణ పోరాటంలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర మర్చిపోలేనిదని,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్



ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

# పెద్దాసుపత్రికి చికిత్స

**కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో వెలుగుజూసిన రోగుల అగచాట్లు**

**సమస్యలన్నీ తక్షణ పరిష్కారానికి ఆదేశం**

**మెరుగైన వైద్య సేవలకు దిశా నిర్దేశం**

**ఆసుపత్రి మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెడతానని వెల్లడి**

**తాండూరు, జూలై 23, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. బుధవారం తాండూరు పట్టణంలోని ప్రభు త్వ జిల్లా ఆసుపత్రి, హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మాతా శిశు ఆసుపత్రి, మెడికల్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అధికారులతో కలిసి సందర్శించారు. ముందుగా పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించి పలు విభాగాలు, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య సేవలు, మరుగుదొడ్లు, మౌళిక వసతులపై ఆరాతీశారు. ఆసుపత్రిలో పైకప్పు నుండి నీటి తంపు లికేజీలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో.. వెంటనే పరిశుభ్రం చేయించేందకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి పైభాగంలోకి వెళ్లి నీటి లికేజీని పరిశీలించారు. పైకప్పు భాగంలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే శంకర్

# గెలుపు గుర్రాలపై దృష్టి పెట్టండి

**ఎంపికలో కీలక పాత్ర మీదే**

**స్థానిక ఎన్నికలపై పార్టీ నాయకులకు ఎమ్మెల్యే శంకర్ సూచన**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 23 :** షాద్‌నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు చేగూరి రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుచ్చిగూడ రోడ్డులోని రెడ్డి భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో రోగుల బంధు వులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ రాజేందర్ రెడ్డి ఔదార్యం, మంచితనం తనకు తెలుసునని, యువత మంచితనంలో, సేవాగుణంలో రాజేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వెన్నంటే ఉండాలని సూచించారు. రాజేందర్ రెడ్డి రాజకీయాలలో చురుకుగా ఉండి చటాన్‌పల్లి, రాంనగర్ కాలనీలలోని వార్డులలో రాబోయే మున్సిపల్



కళాశాల విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

# కష్టాలకు భయపడకండి

**పట్టుదలతో చదివితేనే బంగారు భవిష్యత్తు**

**కళాశాల విద్యార్థులకు కలెక్టర్ మనుచౌదరి హితవు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత విద్య లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, కష్టాలకు భయపడకుండ కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పష్టం చేశారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మల్కాజ్‌గిరి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తతో కలిసి ఆయన సందర్శించారు. కలెక్టర్ మనుచౌదరి ప్రభుత్వ కళాశాల పనితీరు, సౌకర్యాలు, వసతులు, సమస్యలు, విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రగతి పలు అంశాలపై ఆరా తీశారు. కలెక్టర్ విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగటంతో కళాశాలలో స్పోర్ట్స్, క్యాంటీన్, రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరటంతో అవసరమైనవి సమకూరుస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని గమ్యం వైపు చూడాలని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సూచించారు. కళాశాలలో అవసరమైన మౌళిక వసతుల గురించి, కళాశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు ఏమైనా అవసరం ఉన్నాయా అని కలెక్టర్ అడుగగా అదనపు తరగతి గదులు, వాష్‌రూమ్స్, పర్నిచర్, కంప్యూటర్స్, ల్యాబ్ అవసరమని ప్రిన్సిపల్ తెలుపగా దీనికి కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన వీటన్నింటికి సంబంధించి ఎస్టిమేషన్స్ వేసి నివేధికలు పంపాలని కలెక్టర్ సూచించారు. ఆ తరువాత ప్రిన్సిపల్ చెప్పిన సమస్యలు కాకుండ కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి సమస్యలు ఉన్నాయా అని అడిగి స్పోర్ట్స్, క్యాంటీన్, రవాణా సౌకర్యం కావాలని కోరగా విద్యార్థులకు అవసరమైన వాటిని సమకూరుస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా సంబంధిత అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ఇళ్లు అద్దెకు ఇస్తే కుదరదు

**క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయండి**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారికి నోటీసులు**

**తహశీల్దారులకు కలెక్టర్ ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, ప్రభాతవార్త :** జిల్లాలోని వివిధ మండలాల ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలలోని స్లమ్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇండ్లలో ఉండే వారిని గుర్తించి ప్రభుత్వ జిప్లస్ 3,4, అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు తహసీల్దార్లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డిలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, భూధాన్ భూములను గుర్తించి జాబితా పంపాలని తహసీల్దార్లకు, కమిషనర్లకు సూచించారు. స్లమ్స్‌ను అభివృద్ధి చేయాలని, అక్కడ అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

## ప్రతి ఊరు నా ఊరే

**రహదారులతో గ్రామాల రూప రేఖలు మారుస్తాం**

**రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ, జూలై 23 ప్రభాతవార్త :** ప్రతిపల్లె, తండ, ప్రతి ఊరు నా సొంత ఊరులా భావిస్తానని, రహదారులతో గ్రామాల రూప రేఖలు మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలం బండోనిగూడ గ్రామ పరిధిలోని మల్లెన్నొపు తాండలో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని విడతల వారీగా నెరవేరుస్తుందని, మాదిమాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. అంతకుముందు మోత్కుల గూడ, శ్రీనివాసులు గూడ, దేవుని మామిడిపల్లి, మజీద్ మామిడిపల్లి గ్రామాలలో రహదారి, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలుపుకున్న ఎమ్మెల్యేను తండవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మల్లెన్నొప్పు తండాలో రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## ఆసుపత్రి అవసరాలపై
# ప్రతిపాదనలు పంపండి

**అధికారులకు కలెక్టర్ మనుచౌదరి ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. బుధవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి, మల్కాజ్‌గిరి ఏరియా హాస్పిటల్, వైద్యకళాశాల కుత్బుల్లాపూర్ వాటిపై అందుతున్న సేవలపై జిల్లా అదనపు కలెక్టర్ రాదిక గుప్తా, వైద్య అధికారులతో కలెక్టర్ కలిసి సమీక్షించారు. ఆసుపత్రిలోని వృద్దుల చికిత్స విభాగంను, జిల్లా క్యాన్సర్ సెంటర్, పిడియాట్రిక్ వార్డు (శిశు వైద్య విభాగం), ఔట్ పేషంట్స్ వార్డు పలు విభాగాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న చికిత్సలను సమీక్షించి వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై వివరంగా విచారణ చేశారు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించి ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సల సంఖ్యపై వైద్యుల వద్ద నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఫార్మసీలో మందుల నిల్వలు, వాటి సరఫరా, ఈ ఔషధ పోర్టల్ పనితీరు గురించి ఆరా తీశారు. ఎబిహెచ్ఎ కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిల్స్ వివరాలు, క్షయవ్యాధి (టిబి) రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై కూడ వివరంగా విచారణ చేపట్టారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతుల గురించి సంబంధిత అధికారులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరం ఉన్న సదుపాయాల వాటిని నివేదికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ శోభారాజ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి (ఇన్‌చార్జి) డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్యసేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజ్‌గిరి డాక్టర్ సంగీత, ఆర్అండ్‌బి ఫైనాన్స్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న కలెక్టర్

## పురుగు మందు తాగి యువతి ఆత్మహత్య

**పరిగి/దోమ జులై 23 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గం, దోమ మండలంలోని పీర్లగుట్ట తండా కు చెందిన నేనావత్ లక్ష్మీ, ప్రేమించి మోసపోయానని మనస్తాపంతో ఈనెల 20వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే పీర్లగుట్ట తండాకు చెందిన నేనావత్ సోనీ బాయ్ నాలుగో కూతురైన లక్ష్మీ, ఊర్లో ఉంటూ టైలరింగ్ చేస్తుందని, వ్యాపారం సరిగా లేక హైదరాబాదులో హౌస్ కీపింగ్ పనికి వెళ్లిందని, అదే సమయంలో గోన్య నాయక్ తండాకు చెందిన కేతవత్ రాహుల్, లక్ష్మీ ప్రేమించుకున్నారని, క్యాబ్ డ్రైవర్ గా ఉంటూ తన కూతురు లక్ష్మి దగ్గర నుండి డబ్బులు, బంగారం తీసుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయగా నిరాకరించాడు. డబ్బులు, బంగారం ఇవ్వలేనని చెప్పాడని ..అం దుకు మనస్థాపంతో 20వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని, చికిత్స నిమిత్తం ఉస్మానియాలో ఉండగా మంగళవారం రాత్రి మృతి చెందిందని, తన కూతురు మృతికి యువకుడే కారణమని, యువకుడి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దోమ పోలీస్ స్టేషన్లో యువతి తల్లి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

**పరిగి, జూలై 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందోందని పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి బస్టాండులో నిర్వహించిన వారోత్సవాలలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు చేపడుతోందన్నారు. గురువారం పరిగి పట్టణం విద్యారణ్యపురిలో 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ శంఖుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్, ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొంటారని తెలిపారు.

## శాకంబరీ అలంకారంలో కళ్యాణకామేశ్వరి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సినగర్ రామగిరిపై కొలువైన శ్రీకళ్యాణకామేశ్వరీ దేవాలయంలో అమ్మవారు బుధవారం శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణకామేశ్వరీదేవిని ఆలయ అర్చకులు శివకుమార్‌శర్మ, కాశి కోటేశ్వరశర్మలు అమ్మవారిని ఆషాడమాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, పళ్లు, ఆకుకూరలతో శాకంబరీ రూపం లో అలంకరించారు. ఆషాడమాసంలో ఇక్కడ అమ్మ వారికి నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు విచ్చేసి కళ్యాణకామేశ్వరీ అమ్మవారిని దర్శిం చుకుంటున్నారు. తొలకరి వర్షాలు సకాలంలో కురిసి అమ్మవారి అనుగ్రహంతో పాడి, పంటలు సమృద్ధిగా పెరిగి ప్రజలు, రైతులు ఆనందంగా జీవించగలరని అర్చకులు పేర్కొన్నారు.



## గొట్లపల్లిలో దారుణ హత్య
(మొదటి పేజీ తరువాయి)

గొడవ పడి ఆసుపత్రికి వెళ్లి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో తన తండ్రి హన్మంతును గొడ్డలితో దారుణంగా హతమార్చాడు. అనంతరం 100 కు డయల్ చేసి ఇక్కడ ఓ హత్య జరిగిందని సమాచారం ఇచ్చాడు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ పరారయ్యాడు. లోకేషన్ ప్రకారం పోలీసులకు గొట్లపల్లికి చేరుకొని విచారణ చేపట్టారు. పొలంలో దాగిఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. హత్య చేసింది డబ్బుల కోసమా? తండ్రికి సేవలు చేయలేక? అనే విషయాలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నగా అండగా ఉంటా
(మొదటి పేజీ తరువాయి)

కానీ గత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. నిత్యం ప్రయాణీకుల మధ్య ఉంటూ వారితో కలిసి ప్రయాణించే డ్రైవర్లు, కండక్టర్లు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు. తెలంగాణ వస్తే తమ జాతకం మారుతుందని నమ్మి ఆర్టీసీ కార్మికులు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమంలో పాల్గొంటే తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా దిగజార్చిందని, కార్మికులను కంటతడి పెట్టించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో దిగజారిపోయిన జీవితాలకు వెలుగులు పంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సంబరాలలో ఉచిత బస్సు సౌకర్యంపై నిర్వహించిన అనేక పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పలువురు మహిళలకు ఆర్టీసీ తరఫున శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష, మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, అర్జున్, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కె.చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ముబాక్ అలీ, పరుషోత్తం రెడ్డి, అందె మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాస్పత్రికి చికిత్స
(మొదటి పేజీ తరువాయి)

ఆధికారులను ఆదేశించారు. అనంతరం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మాతాశిశు ఆసుపత్రిని సందర్శించారు. అక్కడా వార్డులు, రోగులకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి పక్కనే కొడంగల్ మెడికల్ కళాశాలను సందర్శించారు. భవనంలో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే అధ్యాపకుల నియామకం, అధికారుల నియామకం జరిగిపోయిందని వివరించారు. కొన్ని వారాల్లోనే కళాశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరమ్మతుల ప్రక్రియలు చేపడుతున్నామని వెల్లడించారు. ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దృష్టిసారిస్తున్నామని తెలిపారు. మరోవైపు భారీ వర్షాల కారణంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరిండెంట్ డాక్టర్ మాలతి, మాతాశిశు ఆసుపత్రి సూపరిండెంట్ సునీత, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టరన ఆనంద్‌గోపాల్‌రెడ్డి, తాండూరు తహసిల్దార్ తారాసింగ్, ఎంపిడిఓ విశ్వప్రసాద్, మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి, వివిద శాఖల అధికారులు ఉన్నారు.

## గెలుపు గుర్రాలపై దృష్టి పెట్టండి
(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిర్ణయం మీదేనని, గెలుపు బాధ్యత తీసుకొని వారిని గెలిపించి తనకు బహుమానంగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రవికుమార్, గడ్డమీద రమేష్, శేఖర్ గౌడ్, ఖాలేద్ ఖాన్, సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాసు, ఇంద్రసేనా రెడ్డి, విజయ్ రెడ్డి, నరసింహ్మా రెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు, కుమార్, యాదగిరి గౌడ్, ఖాసీం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ఇళ్లు అద్దెకు ఇస్తే కుదరదు
(మొదటి పేజీ తరువాయి)

ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లలో కేటాయించిన లబ్దిదారులే ఉంటున్నారా? లబ్ధిదారులు కాకుండ వేరే వారు ఉంటున్నారా?. కేటాయించిన ఇండ్లను అద్దెకు ఇచ్చినారా..అనే అంశాలను గుర్తించి నివేదిక అందించాలని అవసరమైన చోట నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఓ బృందంగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు పంపాలన్నారు. భూభారతిలో భాగం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వ ఉండకుండ తగు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండే స్థలాలను గుర్తించి నిరంతర మానిటరింగ్ చేయాలన్నారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించేలా చూడాలన్నారు. ఆర్‌బిఎస్‌కె బృందాలు హాస్టల్స్‌ను, ఇనిస్టూట్స్, స్కూల్స్‌కు వెళుతున్నారా అని తెలుసుకోవాలన్నారు. రేషన్‌కార్డులు ఎక్కువ సంఖ్యలో పెండింగ్ ఉన్నచోట డిఎస్ఓతో సమన్వయం చేసుకుంటూ అవసరమైతే అదనపు లాగింగ్ ఐడియల్ తీసుకుని పెండింగ్‌లను క్లియర్ చేయాలన్నారు. కొత్త మున్సిపాల్టీలలో ప్రజల అవసరాల నిమిత్తం ఏమైనా ప్రతిపాదనలు ఉంటే తనకు నివేధికలు పంపాలన్నారు. నిర్ణీత ప్రొఫార్మాలలో. కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను పొందుపరుస్తూ జాబితాలను తనకు పంపాలన్నారు. భారీ వర్షాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, మండల భవనాలను పునరావాస కేంద్రాలుగ ఏర్పాటు చేసుకుని, శిథిలావస్థలలో ఉన్న ఇండ్లను నిర్మాణాలను ముందుగా గుర్తించి అక్కడ, ప్రాణ నష్టం జరగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో మిడ్డేమిల్స్ వంటి సామాగ్రిని తరుచూగా పరిశీలించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ చూడాలని సమస్యలు ఎదురు కాకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్, లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నగల దుకాణాలలో భద్రత పాటించాలి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** దొంగతనాల నివారణకు నగల వ్యాపారులు అవసరమైన భద్రతా పద్ధతులు పాటించాలని పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ బి.రాజువర్మ అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్‌లోని పోచారం ఐటీకారిడార్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం జ్యువెల్లరీ దుకాణాల యాజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. నగల దుకాణాలలో చోరీల నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. దుకాణాల్లో సీసీ టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బంగారం, వెండి అభరణాలు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సీఐ సూచించారు. సెంటర్‌లాగింగ్ సిస్టమ్, స్మోక్ అలారం, 24/7 సెక్యూరిటీ సిస్టమ్, డబుల్‌గ్రిల్స్ కిటికీలు ఉండేవిధంగా భద్రతా పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఐలు శివకృష్ణ, నాగేశ్వర్‌రావు, కృష్ణయ్య, విజయ్‌రెడ్డి, జ్యువెల్లరీ వ్యాపారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కుంగిపోయిన రేడియల్ రోడ్డు

**- అధికారులను రప్పించి మరమ్మతులు చేయించిన రాజేందర్‌రెడ్డి**



భారీ వర్షాల కారణంగా కుంగిపోయిన బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ ప్రధాన రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి.

**నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త :** తెలంగాణ పోలీసు అకాడమి నుంచి లంగర్‌హౌస్ వైపుకు వెళ్లే రేడియల్ రోడ్డు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నిత్యం వేలాది వాహనాలు ఈ రేడియల్ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుండడం వలన, వెంటనే గొయ్యిని మూసి వేయాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి కమీషనర్ శరత్‌చంద్రను కోరారు. కమీషనర్ ఏఈని సంఘటనా స్థలానికి పంపించారు. రాజేందర్‌రెడ్డి దగ్గరుండి ఏఈ ద్వారా తాత్కాలిక మరమ్మత్తు చేయించారు. తిరిగి ఈ రోడ్డుపై యధావిధిగా వాహనాలు రాకపోకలు సాగించడం ప్రారంభించాయి. సమస్య పట్ల వేగంగా స్పందించి, అధికారులతో మరమ్మతులు చేయించిన రాజేందర్‌రెడ్డికి స్థానిక వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించడంను అలవాటుగా మార్చుకున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యలోనే ఉండాలని, ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించాలని మా రాజకీయ గురువు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆదేశించారని, ఆయన ఆదేశాల మేరకు నిత్యం ప్రజల మధ్యన ఉంటున్నామని తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజల కోసం పని చేస్తానని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయడంలో, ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. రేడియల్ రోడ్డు అధికారుల దృష్టికి ఈ గొయ్యి విషయంను తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం చేయాలని కోరుతామని వివరించారు.

## రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ గౌరవ సభ్యులుగా జాన్ ప్రసాద్

**తార్నాక, జూలై 23 ప్రభాతవార్త :** రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ సికింద్రాబాద్ బెంచ్ గౌరవ మెంబర్ (టెక్నికల్)గా జి. జాన్ ప్రసాద్ జి. జాన్ ప్రసాద్ బుధవారం సికింద్రాబాద్ బెంచ్ రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ గౌరవ మెంబర్ గా (టెక్నికల్) బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1986 బ్యాచ్ ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్) కు చెందినవారు. ఈ నియామకానికి ముందు, జి. జాన్ ప్రసాద్ 2023 ఏప్రిల్ 06 నుండి అమరావతి బెంచ్‌లోని రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో గౌరవ మెంబర్ గా (టెక్నికల్) భాద్యతలను నిర్వహించారు.గతంలో, శ్రీ జి. జాన్ ప్రసాద్ భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌ల ఆపరేషన్స్ మరియు వాణిజ్య విభాగాలలో అనేక ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్ మరియు మేనేజీరియల్ పదవులను నిర్వహించారు. ఆయన నిర్వహించిన పదవులలో దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పి.సి.సి.ఎం) , నైరుతి రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పి.సి.ఓ.ఎం ) మరియు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజనల్లో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా భాధ్యతలను నిర్వహించారు. ఆయన చెన్నైలోని సదరన్ రీజియన్ కి సి.ఓ.ఎన్.సి.ఓ. ఆర్. (కంటైనెర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. జి. జాన్ ప్రసాద్ రైల్వేలలో వాణిజ్య, ఆపరేషన్ మరియు క్లెయిమ్‌ల పరిష్కారాలలో అనుభవం ఉన్నవారు. దక్షిణ మధ్య రైల్వేలో పి.సి.సి ఎం గా వారు పనిచేసిన కాలంలో దక్షిణ మధ్య రైల్వేలో మొబైల్ యాప్ ద్వారా అన్‌రిజర్వ్ టికెటింగ్ వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడానికి ఆయన అపారమైన కృషి చేశారు. జి. జాన్ ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఇంకా, ఆయన జర్మనీలో ఒక సంవత్సరం ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ మరియు బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో స్వల్పకాలిక మల్టీమోడల్ లాజిస్టిక్స్ మాడ్యూల్‌ను పూర్తి చేశారు.

## లక్ష్మాపూర్‌లో నకిలీ అధికారుల హల్‌చల్

**టిప్పర్ లారీని అడ్డగించి డ్రైవర్‌పై దాడి**

**శామీర్‌పేట, జూలై 23, ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తాము ఆర్టీఏ, మైనింగ్ అధికారులం అంటూ ఓ టిప్పర్ లారీ డ్రైవర్‌ను బెదిరించి దురుసుగా వ్యవరిస్తూ అడ్డగించటం,దాడి చేయటంతో టిప్పర్ డ్రైవర్ రామాంజనేయులు ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం మూడుచింతపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం లక్ష్మాపూర్ గ్రామం ఎల్లమ్మ గుడి సమీపంలో ఈ సంఘటన జరిగిందన్నారు. అయితే ఉప్పరిపల్లి నుంచి దత్తాయిపల్లి వైపునకు టిఎస్ 08యుఎఫ్3567నెంబరు గల టిప్పర్ లారీ వెళుతుండగా, టిఎస్ 08హెచ్‌జి 4449గల కారులో లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కీసరి భానుచందర్, కీసరి వేణు, మ్యాడబోయిన రాజులు ఆర్టీఏ, మైనింగ్ అధికారులం అంటూ టిప్పర్ లారీ డ్రైవర్‌ను అడ్డగించి బెదిరించి దురుసుగా వ్యవరించినట్లు స్థానికంగా విచారణలో తేలిందని అన్నారు. లారీ డ్రైవర్ రామాంజనేయులును కొందరు కర్రలతో కొట్టినట్లు, ఈ సమాచారాన్ని అందుకున్న లారీ యజమాని ఎం.రామకృష్ణకు అందించటంతో ఆయనతో పాటు ఆ గ్రామానికి చెందిన అనిల్‌లు అక్కడికి చేరుకున్నట్లు వారిపై కూడ చేయిచేసుకున్నట్లు తెలిపారు. తాము ఆర్టీఏ, మైనింగ్ అధికారులం అంటూ లారీని అడ్డగించి బెదిరించినట్లు, దురుసుగా వ్యవరించారని, డబ్బులు డిమాండ్ చేశారని ఇవ్వకుంటే డ్రైవర్‌పై, యజమానులపై చేయిచేసుకుని ఫోన్‌కూడ ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. ఆ తరువాత వారు టిప్పర్ లారీ తాళంలు తీసుకుని వారు కారులో పారిపోయినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానికంగా విచారణ జరిపి లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కీసరి భానుచందర్, కీసరి వేణు, మాడబోయిన రాజులపై ముగ్గురిపై కేసులు నమోదు చేయటం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దూద్‌బౌలిలో మహా అన్న ప్రసాదం

**చార్మినార్,జూలై 23 ప్రభాతవార్త :** దూద్‌బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం అర్చన కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్సీ బొగ్గారావు దయానంద్ పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటి చైర్మన్ ఆనంద్ గుప్తా,అధ్యక్షులు వెంకటాచలం ముదిరాజ్,ప్రతినిధులు లక్ష్మణ్ గుప్తా,కోశాధికారి సంతోష్,శ్రీనివాస్‌చారి,శ్రీ ధర్ గౌడ్,సుధాకర్ గుప్తా,కార్తీక్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నిత్య స్ఫూర్తి ప్రదాత కెప్టెన్ లక్ష్మి సెహగల్

**చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** ఓ సమర శీల, చైతన్య ధార, ప్రజా వైద్య రత్న, నిత్య స్ఫూర్తి ప్రదాత కెప్టెన్ లక్ష్మి ...మ్ సెహగల్ అని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ...మ్ కొనియాడారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ భవనంలో కెప్టెన్ లక్ష్మి ...మ్ సెహగల్ 13వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా మల్లు లక్ష్మి, ఆర్. అరుణజ్యోతి, కె.ఎన్. ఆశలత ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మల్లులక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజలకు మరీ ముఖ్యంగా నిరుపేద మహిళలకు వైద్య సేవలందించాలన్న లక్ష ...్యంతో వైద్య విద్యను అందించా రని, చివరిశ్వాస వరకు వరకు పేదలకు ఉచిత వైద్యం అందించారన్నారు. భారతమాతను విదేశీదాస్య శృంఖలా లనుంచి విముక్తి చేయాలన్న లక్ష ...్యంతో కదన రంగంలోకి వెళ్లి రాణి ఝాన్సీ రెజిమెంట్‌కి కెప్టెన్‌గా కదం తొక్కి పోరాడారన్నారు. కెప్టెన్ లక్ష్మి ...మ్ సెహగల్ ప్రముఖ సంఘసేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు, వామపక్షాల అభ్యర్థిగా భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ అని అన్నారు. ఆమె పేద ప్రజల పక్షానే నిలిచిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. కెప్టెన్ లక్ష్మి ...మ్ సెహగల్ ఎక్కడపని చేసిన తోటి వారితో, కార్యకర్తలతో మిత్రులతో, కుటుంబ సభ్యులతో

## బిజెపి కేశంపేట మండల పూర్తి స్థాయి కమిటీ

**-రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్**

**కేశంపేట జూలై 23 ప్రభాతవార్త :** బిజెపి కేశంపేట మండల కమిటీని ప్రకటించినట్లు బిజెపి మండల అధ్యక్షురాలు రోల్ల రాధిక తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా నిర్దవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటేష్, మహిళా కోటాలో దిద్దెల యాదమ్మ , పోమలపల్లి గ్రామస్తులు అయిన కంచుకోట నర్సింలు, సంగెం గ్రామానికి చెందిన చౌడం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మండల ప్రధాన కార్యదర్శులుగా కొత్తపేట కు చెందిన తట్టేపల్లి నరసింహ,తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కల్వకోలు తిరుపతి,కార్యదర్శులుగా కుక్కల సురేష్, మల్లుమ్మర్ సరిత, గోగికర్ నర్సింగ్, కొట్టం అశోక్ రెడ్డి,కోశాధికారిగా పాలాది శ్రీనివాస్ గుప్తా , మండల కార్యవర్గ సభ్యులుగా పోతర్ల రవీందర్, అనేమోని నరేష్, సొప్పరి వెంకటేష్, జెట్టూరి గోపాలరెడ్డి,తట్టేపల్లి శాంభవి, కంలేకర్ వనజ, వాడాల శ్రీకాంత్ రెడ్డి, బుసామోని కృష్ణయ్య, కనుగుల మహేష్, తుమ్మల చెన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల వివరాలను త్వరితగతిన సేకరించండి

**కేశంపేట తహసిల్దార్ ఆజం అలీ**

**కేశంపేట జూలై 23 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని గ్రామాలలో రేషన్ కార్డుల్లో ఉన్న పేర్లను తొలగించుట, చేర్చుట త్వరితగతిన పూర్తి చేయాలని కేశంపేట తహసిల్దార్ ఆజాం అలీ తెలిపారు. బుధవారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శి తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆజం అలీ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఉన్నటువంటి ప్రజల రేషన్ కార్డుల వివరాలు పూర్తి చేయాలని రేషన్ కార్డులను పేర్లను తొలగించుట చేర్చుటకు సంబంధించి ఇప్పటి వరకు 2662 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 1674 దరఖాస్తులను పూర్తి చేశామని మిగిలి ఉన్న 988 రేషన్ దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మండల పరిధిలో ఇంకెవరైనా రేషన్ కార్డుల మార్పులు చేర్పులను మిగిలి ఉంటే పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించి రేషన్ కార్డుల ప్రక్రియను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిష్టయ్య మరియు మండల పరిధిలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాటిగడ్డ వాగుపై వంతెన నిర్మించండి

**-ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ మహారాజ్**



**కేశంపేట జూలై 23 ప్రభాతవార్త**

కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామం నుండి కేశంపేట, కొత్తపేట మెయిన్ రోడ్డు కి రావడానికి మధ్యలో అడ్డుగా ఉన్న వాగు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఆ సమయంలో గ్రామంలో ఉన్న పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి గాని వృద్ధులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు ఆ రోడ్డు వరకు చేరుకోవడానికి ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు. ఎంతో కాలం నుంచి ఈ వంతెన నిర్మాణం కోసం గ్రామస్తులు గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఎవరు కూడా పట్టించుకోవడంలేదని. ఇకనైనా ఈ వాగుపై అంత నిర్మాణం చేపట్టి గ్రామస్తుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరినట్లు మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పు శ్రీకాంత్, పాపకంటి అభిరామ్, భాను పాల్గొన్నారు.

## రైతుల దుస్థితికి అద్దంపట్టిన అన్నదాత నాటకం : కె.వి.రమణాచారి



అన్నదాత నాటకంలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, జూలై 23 ప్రభాతవార్త :** అన్నంపెట్టే రైతునోట్లో అందరూ మట్టికొట్టే వాళ్లేనని, దానికితోడు ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం, గిట్టుబాటు ధరలు లేక, పెట్టుబడులు రాబట్టుకోలేని దుస్థితి,,, పాలకుల మొసలి కన్నీరు... దళారీల నిలువు దోపిడి, వ్యాపారుల మోసాలు వెరసి రైతుజీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయని, రైతుల మరెన్నో సమస్యలకు అద్దంపట్టిన నాటకం అన్నదాత అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి అన్నారు. ఇలా అప్పుల్లో కూరుకుపోయిన రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటున్న రైతులను మాఫియా ముఠాలు గంజాయి పంటలు పండించే ప్రయత్నాలకు పురిగొల్పడం,,, రైతుల్ని దోషులుగా చట్టంముందు నిలబెట్టుతున్నారు. ఈ దుర్మార్గ దుస్థితికి కారకులు ప్రభుత్వమా ? వ్యాపారులా ?? ఇదో విషాధగాథ. ప్రముఖ సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో కళాంజలి హైదరాబాద్ వారి సమర్పణలో వల్లూరు శివప్రసాద్ రచన, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో రూపొందిన అన్నదాత నాటకం బుధవారం రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అద్భుతంగా ప్రదర్శింపబడి ప్రతీఒక్కరినీ ఆలోచింపజేసింది. ప్రధానపాత్రల్లో భుజంగరావు, శోభారాణి, సురభి ప్రియాంక, చెంచు పున్నయ్య, తిరుమల, శివరామకృష్ణ, కొల్లా రాధాకృష్ణ, సురేంద్ర, ప్రశాంత్‌లు నటించి తమతమ పాత్రలకు ప్రాణంపోసి మెప్పించి ప్రశంసలందుకున్నారు. కార్యక్రమాన్ని రసరంజని కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

# గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్ నగర్ ఎస్సార్టీలో లక్ష్మీ ...్మ గణపతి దేవాలయం వెనక వీధి లో జలమండలి అధికారులు చేపట్టిన నూతన మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్ బుధవారం పరిశీలించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్,వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్ సిబ్బంది తో కలిసి కార్పొరేటర్ గారు పరిశీలించారు. డివిజన్ ప్రజలు తీవ్రంగా ఎదుర్కుంటున్న మంచినీటి లో ప్రెషర్, కలుషిత నీటి సరఫరాను అరికట్టేందుకు జలమండలి ఎం డితో సమీక్షి ...ంచి ఎస్సార్టీ స్థానికుల ఫిర్యాదు మేరకు పైపులైన్ సామర్థ్యాన్ని పెంచి నూతన మంచినీటి పైప్ లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించామన్నారు. పనులు కూడా కొనసాగుతున్నాయని,త్వరలో స్థానికులకు మంచినీటిలో ప్రెషర్ సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వి. నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్,రఘు యాదవ్ మరియు స్థానికులు సత్యనారాయణ, వినోద్ భోంస్లే, దోనేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వినియోగదారులతో స్నేహపూర్వకంగా ఉండాలి : చీఫ్ ఇంజినీర్ సాయిబాబా



పార్సిగుట్ట ప్రాంతంలో పర్యటిస్తున్న విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీర్ సాయిబాబా, ఇతర అధికారులు

**సికింద్రాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరాను, సేవలను అందించడం కోసం విద్యుత్ శాఖ అధికారులు విశేష కృషి జరుపుతున్నారు. వినియోగదారుల గ్రీవియన్స్ దినోత్సవం సందర్భంగా అత్యున్నత స్థాయి అధికారుల బృందం బుధవారం పార్సిగుట్టతో పాటు పరిసర ప్రాంతాలలో పర్యటించి ట్రాన్స్ ఫార్మర్లు, సబ్‌స్టేషన్‌లను పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు. మెట్రోజోన్ చీఫ్ ఇంజినీర్ సాయిబాబా, డీఈఈ సిహెచ్. బ్రహ్మానందం, టెక్నికల్ డీఈ వెంకటేశ్వరచారీ, డీఈఈ ఆపరేషన్స్ జయరాములు, డీఈఈఎంఆర్‌టీ. రమణయ్య, పార్సిగుట్ట సెక్షన్ ఏఈ కొరినేని విల్మ, సీతాఫల్‌మండి సెక్షన్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, పద్మారావునగర్ ఏఈ సుబ్రహ్మణ్య రాజులు పార్సిగుట్ట సెక్షన్‌లోని సంజీవపురం డిస్ట్రిబ్యూషన్ వద్ద విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు. అలాగే పార్సిగుట్ట సెక్షన్‌లోని 33,11 కేవీ, జమిస్తాన్‌పూర్ ఫీడర్ ఫీడింగ్, సంజీవపురం డిస్ట్రిబ్యూషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మెట్రోజోన్ ఛీఫ్ ఇంజినీర్ సాయిబాబా మాట్లాడుతూ సీఎండీ సూచనల మేరకు ఉన్నతాధికారులు ప్రతీ బుదవారం హైదరాబాద్ నగరంలోని బస్తీలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను, సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు వివరించారు. రోజు 24 గంటల పాటు అధికారులు ఉంటూ 24గంటల పాటు విద్యుత్ సరఫరాను నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే సిబ్బందికి కూడా పలు చూచనలు చేశారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా ఉండాలని, విద్యుత్ సరఫరా సమస్యలు ఉంటే క్రమం తప్పకుండా పరిష్కరించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల నిర్వహణతో పాటు డీటీఆర్ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని సీఈఓ ఆదేశించారు.

## పేదల అభ్యున్నతికి టిడిపి నిరంతర కృషి : మహేందర్ యాదవ్



**యాచారం,జులై23, ప్రభాతవార్త :** క్రమశిక్షణగల పార్టీ నాయకుల కార్యకర్తల అభ్యున్నతికి తెలుగు దేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు గౌర నరసింహ తెలిపారు.యాచారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అంటే పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని కొనియాడారు. యాచారం మండల టిడిపి నూతన అధ్యక్షులుగా గౌర నరసింహ, ఉపాధ్యక్షులుగా నక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సపవత్ అర్జున్ నాయక్,కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల నరసింహ గుప్త, నర్రే యాదగిరి, కార్యదర్శులు కొమ్మ యాదయ్య, గోట్ట రవీందర్, దేవరకొండ యాదయ్య,కోశాధికారి ఇంజమల్ల దాసు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతకింది చక్రపాణి,జక్కా రామ్ రెడ్డి, వంగల కృష్ణ, మెట్టు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. యాచారం మండల టిడిపి నాయకులు కొల్లోజు వీరాచారి, కొంగర వెంకటరెడ్డి,రామిడి హర్షవర్ధన్ రెడ్డి,దండు సుధాకర్ గౌడ్, పగడాల ఆనంద్ యాదవ్, బోధనపెల్లి బుచ్చిరెడ్డి,కొంగల్ల సురేందర్ రెడ్డి,గోరిగ బీరప్ప,కొంగర జంగయ్య,కొండాపూర్ యాదయ్య, కొండాపూర్ యాదయ్య,తెలగమల్ల శ్రీరాములు, నారమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపిడివో



గున్ గల్‌లో మన మహోత్సవంలో ఎంపీడీవో రాధా రాణి ఉపాధ్యాయులు

**యాచారం,జులై23, ప్రభాతవార్త.**

వనమహోత్సవం నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యాచారం ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. బుధవారం యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎంపీడీవో పర్యటించి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ఉపాధ్యాయులతో పాటు ఎంపీడీవో,ఎంపీవో సిబ్బంది కలిసి మొక్కలు పంపిణీ చేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. చెట్లను రక్షిస్తే చెట్లు మనలని అవి రక్షిస్తాయి అన్నారు. ఇళ్లల్లో పండ్ల మొక్కలు నాటించాలని ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించాలన్నారు. గ్రామంలోని పరిసరాలలో నాటిన మొక్కలను ప్రజలందరూ బాధ్యతగా కాపాడాలని చెట్లను సంరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట జులై 23 ప్రభాతవార్త :**

కేశంపేట మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామనీకి చిందిన పొనమోని బాలయ్య బుధవారం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయాన్ని కొనాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు.మా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేశిన కాంగ్రెస్ నాయకులకు, ఆర్థిక సహాయన్ని అందించి తన గొప్ప మనస్సుని చాటుకున్న కేశంపేట తాజా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు. కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహారెడ్డి,ఎస్ జంగయ్య,గ్యార సురేష్, ఎస్ నరసింహ, వి హనుమంత్, రాజు,రంగు శ్రీను, సత్తయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు లేక కన్నీళ్లు పెడుతున్న తొమ్మిది రేకుల గ్రామస్తులు

**-నీటి కష్టాలు తీర్చాలంటూ బిజెపి నేత తిరుపతి డిమాండ్**



**కేశంపేట జులై 23 ప్రభాతవార్త :**

కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో గత నాలుగు రోజుల నుండి గ్రామం లో నీళ్లు రావడంలేదని నీళ్లు రాకపోవడంతో గ్రామస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతు న్నారని బిజెపి సీనియర్ నాయకుడు కల్వకోలు తిరుపతి తెలిపారు. ముఖ్యంగా ఒకటవ వార్డులో నీటి సమస్య అధికంగా ఉందని విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లగా బోరు మోటర్ కాలిపోయిందని బిగించేందుకు సమయం పడుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపినట్లు తిరుపతి అన్నారు. కనీసం వాటర్ ట్యాంకర్ల ద్వారా అయినా గ్రామంలోని ఒకటో వార్డులో నీటి సమస్య తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హర్యానా పూర్వ గవర్నర్‌కు అభినందన సత్కారం

**చిక్కడపల్లి, జూలై 23 ప్రభాతవార్త:** సనాతన ధర్మాన్ని పరిరక్షించడంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంస్థల పాత్ర ఎంతో ఉందని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. రామ్‌నగర్‌లోని బండారు దత్తాత్రేయ నివాసంలో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి ఆధ్వర్యంలో పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. సాంస్కృతిక సంస్థలు నిర్వహించే కార్యక్రమాలకు తప్పక హాజరవుతానని అన్నారు. ఇక ముందు నిర్వహించబోయే ప్రతి కార్యక్రమానికి దత్తాత్రేయ సహకారంతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వనిత, టి వి ప్రొడ్యూసర్ నాగార్జున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అత్తు

## బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే హక్కు లేదు

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**

**సిద్దిపేట అర్బన్, జూలై 22,ప్రభాతవార్త :** ప్రొటోకాల్‌పై మాట్లాడే కనీస నైతిక హక్కు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు, నాయకులకు లేదని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో బుధవారం ఆయన మాట్లాడుతూ, ప్రొటోకాల్ ప్రకారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ భర్త ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తూ భార్య స్థానంలో ఎందుకు పెత్తనం చెలాయిస్తున్నాడని ప్రశ్నించారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రతిపక్షనేతగా అసెంబ్లీ సమావేశాలకు రారు...కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధిపై సమీక్షాసమావేశం నిర్వహిస్తే రారు.. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయా లన్నారు. ప్రజా సమస్యలపై బిఆర్ఎస్‌కు ఏమాత్రం పట్టింపు లేదన్నారు. అధికారంలో ఉన్నంత కాలం ప్రొటోకాల్ ఉల్లంఘిన బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే ప్రొటోకాల్ గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని, సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులను విమర్శస్తే సహించేది లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగు తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు అండగా నిలువాలన్నారు. సమావేశం లో పార్టీ నాయకులు మధు, గయాజుద్దీన్, సలీం, ఫయాజ్, మున్నా, బబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సరికొండ విద్యాసాగర్**


మాట్లాడుతున్న విద్యాసాగర్‌రెడ్డి

**చేర్యాల, జూలై 23, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులుగౌడ్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా విద్యాసాగర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి బిజెపి అందిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పనులను తెలియజేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్‌గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్‌రెడ్డి, నాయకులు పోతుగంటి రామదాసు, కాశెట్టి పాండు, మన్నె సత్యవర్ధన్, తౌట బాల్‌రాజ్, కుర్రారం బాల నర్సయ్య, బాబు, బాల్‌రెడ్డి, అజిత్‌కుమార్, వెంకటేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, కాసుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే చక్కని చేతిరాత అందరికీ సాధ్యమే : ఎంఇవో


విద్యార్థులకు చేతిరాతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మర్కుక్, జూలై 23 (ప్రభాతవార్త):** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో కష్టపడితే చక్కని చేతిరాత అందరికీ సాధ్యమేనని మండల విద్యాధికారి వెంకటరాములు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా ప్రముఖ చేతిరాత, మోటివేషన్ స్పీకర్ ఎజాద్‌అహ్మద్ చేతి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటరాములు మాట్లాడుతూ విద్యార్థులు అందమైన చేతిరాతను బాల్యదశ నుండే అలవర్చుకున్నట్లయితే పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి జీవితంలో మంచి ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, సంతోషిని, మైథిలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో మహిళలకు ప్రయోజనం


విద్యార్థినికి అభినందన పత్రాన్ని, బహుమతిని అందజేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**గజ్వేల్ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త):** ప్రభుత్వపథకాలతో మహిళలకు ఎంతో ప్రయోజనం ఉందని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.భవాని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.సుజాత పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంద్వారా ఇప్పటి వరకు 200 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసిన సందర్భంగా బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులో నిత్యం ప్రయాణించిన మహిళలను సన్మానించడంతో పాటు మహిళా సాధికారతపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందన పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.భవాని, డాక్టర్ డి.సుజాతలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళ ఉద్యోగులకు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందన్నారు. జిపిపి డిపో మేనేజర్ పావన్ మాట్లాడుతూ 18 నెలల్లో రూ.6,700 కోట్లు మహిళలకు ఆదాఅయ్యాయని, ఒక్కో మహిళకు నెలకు రూ.4వేల నుండి రూ.5వేల వరకు ఆదా అయినట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్లకు మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబునాయక్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులపై వేధింపులు మానుకోవాలి : శ్రీనివాస్

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణె పరిశ్రమ ముందు బిఎంఎస్ 71వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం యూనియన్ ప్రధానకార్యదర్శి సల్ల శ్రీనివాస్ బిఎంఎస్ వ్యవస్థాపకులు దత్తోపాంట్ టెన్డిజీ చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన నిలబడి హక్కులు కాపాడుతూ కార్మికుల మన్ననలు పొంది జాతీయ కార్మిక సంఘాలలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాణె పరిశ్రమలో సిఐటియు నాయకులు సమస్యలు గాలికి వదిలేసి యాజమాన్యంతో కుమ్మక్కై కొంతమంది కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. యాజమాన్యం వెంటనే కార్మికులపై వేధింపులు ఆపాలని, లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు పులుగం శ్రీనివాస్, కె.పరశురాం, నజీర్, కిష్టయ్య, యాదగిరి, శివకుమార్, దేవయ్య, కనకయ్య, నాగభూషణం, శ్రీనివాసచారి, ఇమాముద్దీన్, మల్లయ్య, బాల్‌రెడ్డి, భాస్కర్, కిషోర్‌బాబు, సంజీవ్‌కుమార్, రంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్**


మాట్లాడుతున్న శంకర్‌ముదిరాజ్

**నంగునూర్, జూలై 23, ప్రభాతవార్త :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. నంగునూర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 11 ఎంపిటిసి స్థానాలతో పాటు జడ్పీటిసి స్థానాన్ని కైవసం చేసుకోవడానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా ముందుకు సాగాలన్నారు. 11 ఏళ్ల ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నిరంతం పర్యటిస్తూ ప్రజాసమస్యలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయపు జెండాను ఎగరవేయడానికి ముందుకు సాగుదామని బైరి శంకర్ చెప్పారు.

**సిద్దన్నపేటలో మాజీ ప్రధాని వాజ్‌పాయ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ**

నంగునూర్ మండల పరిధిలోని సిద్దన్నపేట క్రాసింగ్ వద్ద మాజీ ప్రధాని వాజ్‌పాయ్ విగ్రహ ఏర్పాటుకు బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ భూమి పూజ చేశారు. త్వరలో విగ్రహ ఏర్పాటు పనులను పూర్తిచేసి ఆవిష్కరిస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ తుంగ కనకయ్య, మండల ఎన్నికల కన్వీనర్ వెంకటరాంరెడ్డి, పార్టీ నాయకులు రజనికర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బండి సతీష్, నారాయణ, తిరుపతి. జ్యోతిరెడ్డి, శక్తి కేంద్ర మోర్చా ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పాపగారి రమేష్‌గౌడ్

## స్థానిక ఎన్నికలకు నాయకులు సంసిద్ధం కావాలి

**బిజెపి ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్**

**నర్సాపూర్ జూలై 23, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్‌చార్జులు సంసిద్ధులు కావాలని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సాపూర్ రూరల్ లింగాపూర్‌లో బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులుశక్తి కేంద్రం ఇన్చార్జులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి అన్ని అనుబంధ సంఘల అధ్యక్షులు, ఇంచార్జులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే గ్రామాల్లో సర్పంచులను, ఎంపీటీసీ సీట్లను బిజెపి పార్టీ కైవసం చేసుకునేలా శ్రమించాలన్నారు. గతంలో బిజెపి పార్టీ తరపున స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు అవకాశం ఇచ్చి వారిని పార్టీలోకి ఆహ్వానించి పోటీలో నిలబెట్టి గెలిపించే విధంగా చేయాలన్నారు. మండల పరిధిలో అత్యధికంగా ఎంపీటీసీ స్థానాలు గెలుచుకొని నర్సాపూర్ మండల అధ్యక్ష స్థానం బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్, జిల్లా నాయకులు బోర్‌వెల్ రామ్ రెడ్డి, గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తికేంద్రంఇంచార్జిలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

**చిలిప్‌చెడ్, జూలై 23 (ప్రభాతవార్త) :** ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి చిలిపిచెడ్ మండల ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ సహదేవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సర్వీస్ సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలను చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నందున వాటన్నింటిని పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 5571 పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వెంటనే సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలన్నారు. కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పెయిన్ అమలుచేయాలని, సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేశ్, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్, సత్యనారాయణ, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు నాగభూషణం, కార్యదర్శి ప్రదీప్, టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులు ఆదినారాయణ, నాయకులు మహేశ్, లింగయ్య, రంజిత్, శంకరాచారీ తదితరులు ఉన్నారు.

## నర్సారెడ్డి చొరవతో ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ

**వర్గల్, జూలై 23 (ప్రభాతవార్త):** గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చొరవతో బుధవారం నెంటూర్ నుండి సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరించారని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గల్ మండలంలోని నెంటూర్ నుండి శాఖారం, తునికిఖాల్సా, తునికి బొల్లారం, వంటిమామిడి మీదుగా సికింద్రాబాద్ వరకు దీర్ఘకాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని, అయితే గతకొన్ని నెలల క్రితం జిపిపి డిపో యాజ మాన్యం వివిధకారణాలతో బస్సును రద్దుచేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపిపి విద్యాకుమార్‌తో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బుధవారం బస్సును పునరుద్ధరిస్తూ చర్యలు తీసుకోగా ఆయా గ్రామాల ప్రజలు నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే

**కల్హేర్, జూలై 23 (ప్రభాతవార్త) :** మండలంలోని ఖానాపూర్(కే) తండాకు చెందిన బిఆర్ఎస్ నేత కుభ్యానాయక్ అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికిరాగా బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుభ్యానాయక్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నేనున్నానని వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మోహన్‌సాగర్, హర్యానాయక్, గురియానాయక్, జైపాల్, గోపాల్, నార్యనాయక్, వసురాంనాయక్ తదితరులు ఉన్నారు.

**యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచి**

## ఉపాధి అవకాశాలు కల్పించాలి

**సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 23, ప్రభాతవార్త :** బుధవారం కర్మాగారాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పనా శాఖ, ఐటిఐ ప్రిన్సిపల్స్, ఇండస్ట్రియల్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తన ఛాంబర్‌లో తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి గేట్) విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగుపరిచి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో పారిశ్రామిక శిక్షణ సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఆధునిక అవసరాలకు ఇచ్చేలా ప్రభుత్వం ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏసీలుగా మార్చింది . అందులో భాగంగా తెలంగాణ గేట్వే ఫర్ అడాప్టింగ్ అండ్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ (టి గేట్) విధానం తీసుకొచ్చిందన్నారు. జిల్లాలో అన్నిరకాల పరిశ్రమలు ఐటీఐ/ఏటీసీలతో ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకోవాలని ఆదేశించింది. ప్రతి సంస్థ సదరు ఐటిఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్పష్టంచేసిందని, వీటిలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలోని పరిశ్రమలు, ప్రయివేట్ కంపెనీలలో సైతం ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు తెలియజేశారు. తదుపరి జరిపే ఐటీఐ, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లల్లో అడ్మిషన్ల కోసం ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లాలో మూడు ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి లలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 31 వరకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హతగల విద్యార్థి, విద్యార్థులు వెబ్‌సైడ్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డి.రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనా అధికారి అనిల్ కుమార్, ఐ ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ రితీష్ మిట్టల్, ఓ.సత్యనారాయణ, టిఐ ప్రిన్సిపల్స్, సుబ్బలక్ష్మి తిరుపతిరెడ్డి, గౌరీశంకర్ పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక దాడులు

**జగదేవ్‌పూర్, జూలై 23 (ప్రభాతవార్త):** మండలంలోని పాల కేంద్రాలు, పాతర గడ్డి యూనిట్, పెట్రోల్ బంక్‌లను మండల వ్యవసాయాధికారి వసంతరావు ఆధ్వర్యంలో మండల టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ వసంతరావు మాట్లాడుతూ జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు మండల టాస్క్‌ఫోర్స్ టీం ఆకస్మిక దాడులు నిర్వహించి యూరియాను రైతులు పొలాలకు కాకుండా వేరే ఏ విధమైన కంపెనీలు ఉపయోగిస్తున్నాయా అని తనిఖీలు నిర్వహించామని, ఈ తనిఖీలలో ఎలాంటి యూరియా నిల్వలు లేవని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న యూరియాను రైతులు పొలాలకు తప్ప మరే ఇతర అవసరాలకు ఉపయోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల్లో ఏఎస్ఐ వెంకటరమణారెడ్డి, కానిస్టేబుళ్లు లింగం, నాగరాజు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంచుకోవాలి

**-జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి వెంకటనరసయ్య**

**వర్గల్, జూలై 23 (ప్రభాతవార్త):** క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు దేహదారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా క్రీడల, యువజన శాఖ అధికారి వెంకటనరసయ్య అన్నారు. వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయలో మూడవ జాతీయ నవోదయ విద్యాలయ సమితి సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నవోదయ విద్యాలయ సమితి జాతీయస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైన పాట్నా రీజియన్ జట్లను ఆయన అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ మమత తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే సంపూర్ణ వికాసము ఏర్పడుతుందని అన్నారు. ఫుట్‌బాల్‌లో ఉన్న గొప్ప గొప్ప క్రీడాకారుల స్ఫూర్తితో నవోదయ విద్యాలయ విద్యార్థిని విద్యార్థులు గొప్ప ఫుట్‌బాల్ ఆటగాళ్లుగా ఆవిర్భవించాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విశ్రాంత వ్యాయామ సంచాలకులు ప్రభు మాట్లాడుతూ నవోదయ విద్యాలయ సమితి ఇంత చక్కగా ఫుట్‌బాల్‌కు ప్రోత్సాహం ఇస్తుండడం తనకెంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. క్రీడలు, విద్య, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థులు అవగాహన ఉన్నట్లయితే వారిలో సంపూర్ణ వికాసము ఏర్పడుతుందని అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో అండర్-17 విభాగంలో పాట్నా జట్టు షిలాంగ్ జట్టును 2-0 తేడాతో ఓడించింది. అండర్ 15 విభాగంలో పాట్నా జట్టు షిల్లాంగ్ జట్టును 4-1 తేడాతో ఓడించి విజయాన్ని సాధించగా ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులను, ఉపప్రధానాచార్యులను, సిబ్బందిని అభినందించారు.

## హత్నూరలో జ్ఞాన కేంద్రం ప్రారంభం

**హత్నూర, జూలై 23, ప్రభాతవార్త :** అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గల్లా ఆధ్వర్యంలో ఏర్పాటైన జ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం విద్యకు, అభివృద్ధికి, యువతకు మార్గనిర్దేశనకు సేవలు అందించనుందని నిర్వాహకులు తెలిపారు కార్యక్రమంలో రవి గల్లా, లక్ష్మణ్ దుర్గేశ్ గల్లా, నల్లోల ఎల్లయ్య, నాల్లోల దశరథ్ తదితరులు పాల్గొన్నారు


6వ వార్డులో సిసిరోడ్డు పనులు ప్రారంభిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

## గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

**గజ్వేల్ టౌన్, జూలై 23 (ప్రభాతవార్త):** కెసిఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు గెలిపించి ముఖ్యమంత్రి చేస్తే గజ్వేల్ మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్‌లో గత ప్రభుత్వ హయాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహించగా కమీషన్లకు కక్కుర్తిపడి నాణ్యమైన పనులు చేపట్టలేదని విమర్శించారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికలలోపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గజ్వేల్‌లో పర్యటిస్తారని, ఇక్కడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యలను ఇప్పటికే సిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లలో ఆర్టీసీ బస్టాండ్లను నెల రోజుల్లో ప్రారంభిస్తామని, రాబోయే స్థానిక, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ, ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, సయ్యద్ మతీన్, షాహిద్, మన్నె అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, బయ్యారం రమేష్, హసన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, బిఆర్ఎస్ నాయకులు ఊదర మనీదీప్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. వర్షాల కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లో నివాసం ఉండడం క్షేమం కాదన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి డ్రమ్స్, పూల కుండీలు, టైర్లు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందితే మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సోకుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**చేర్యాల, జూలై 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజుకు మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 15 వేల చెక్కు మంజూరు కాగా, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ బుధవారం ఆయనను పరామర్శించి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చంద్రం, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, యాదగిరి, రాములు ఉన్నారు.

## యూరియాను వ్యవసాయ అవసరాలకు వాడాలి

**ములుగు, జూలై 23(ప్రభాతవార్త):** యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే వాడాలని, ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్‌గానీ, పరిశ్రమల అవసరాలకు వాడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి జి.ప్రగతి హెచ్చరించారు. బుధవారం ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌తో కలిసి మండల పరిధిలోని పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు, కోళ్ల దాన పరిశ్రమలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి వాడాల్సిన యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లలో యాడ్ బ్లూ డీసెల్ ఎక్సాస్ట్ ఫ్లూయిడ్‌లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటంలేదని తనిఖీల్లో గుర్తించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో, తహశీల్దార్, ఎస్ఐ

**నర్సాపూర్, జూలై 23, ప్రభాతవార్త:** మండలంలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే పిడి యాక్ట్ కేసు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారిణి దీపిక హెచ్చరించారు. బుధవారం పట్టణంలోగల ఎరువుల దుకాణాలను పొల్టీఫారంలను మండల వ్యవసాయ అధికారి దీపిక, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై లింగంతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలో రైతులకు సరిపడా యూరియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరైనా ఎరువుల దుకాణదారులు ఎరువులు లేవని కృత్రిమ కొరతను సృష్టిస్తే సహించేది లేదని వారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేగాక ఎరువుల దుకాణదారులు ఎంఆర్‌పిలకే అమ్మకాలు జరపాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అధిక ధరలకు విక్రయాలు జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ఘనంగా ఆషాడమాస బోనాల పండుగ

**నర్సాపూర్ జూలై 23, ప్రభాతవార్త:**

ఆషాడం మాసం చివరి రోజున నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంయూనిట్, మహిళా సాధికారిత సెల్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన ఆషాడ మాస బోనాల పండుగను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిగ్రీ విద్యార్థినులు బోనాలు నెత్తిన పెట్టి అమ్మ వార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఆదెప్ప అధ్యక్షతనలో జ్యోతి ప్రజ్వలన చేసి ఈ బోనాల పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఈ పండుగ నిర్వహించడం ద్వారా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలను అందంగా అలంకరించి నెత్తిన పెట్టుకొని అధ్యాపకులు విద్యార్థులు వాలంటీర్లు ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలైన అమ్మ వార్లకు భవనాలను సమర్పించారు. ఈ మేరకు డిగ్రీ కళాశాలలో బోనాల పండగను ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి సురేష్ కుమార్, శ్రీనివాస్ లో సమన్వయ పూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్ డాక్టర్ రవికుమార్, హేమంత్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



బోనాలను తీసుకెళుతున్న విద్యార్థినులు

# హాస్టళ్లల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ జూలై 23, ప్రభాతవార్త:**

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ హాస్టల్లో అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్లు హాస్టల్లోని వివిధ సమస్యలను ఎమ్మెల్యే సునీతారెడ్డికి వివరించారు. ఈసందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పిస్తే హాస్టల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని ఆమె సూచించారు. హాస్టల్లోని కిచెన్ షెడ్‌లో మెనూ బోర్డును ఏర్పాటుచేసి ప్రతిరోజు మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు హాస్టల్లో మరుగుదొడ్లు డ్రైనేజీ ప్రహరీగోడ లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాస్టల్లో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేయడం జరిగిందన్నారు. కొన్ని హాస్టల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు లేనందున అధికారులు వాటి ఏర్పాట్లుచేసి తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆమె సూచించారు. అధికార పార్టీ నాయకులకు ఎవరు భయపెట్టినా భయపడేదిలేదని అండగా నేను ఉన్నాను అన్నారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తెచ్చినట్లయితే పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ నీలిమ, మెదక్ ఏబిసిడిఓ గంగ కిషన్, సంగారెడ్డి ఏబిసిడిఓ అమర జ్యోతి, నర్సాపూర్ ఎంఈఓ తారా సింగ్, శివంపేట ఎంఈఓ బుచ్యా నాయక్, ఏఎస్ సిడిఓ లింగేశ్వర్, హాస్టల్ వార్డెన్లు భాను సింగ్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.


జడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాల

# లక్షలు ఇచ్చినా.. లక్ష్యం ఏది?


అసంపూర్తిగా టాయిలెట్లు నిలిచిపోయిన దృశ్యం


కూలిన ప్రహరీ గోడ

పెద్దేముల్, జూలై 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయి. వీటిని పట్టించుకునే నాధుడు కనిపించడంలేదు. తాండూరు-హైద్రాబాద్ ప్రధాన మార్గములో ఉన్న ఈ పాఠశాలలో 6 నుంచి 10 వరకూ తరగతులు నడుస్తున్నాయి. 375 విద్యార్థులు, 18 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రధానంగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడంలేదు. బోరు మోటారు ఉన్నా నిష్ప్రయోజనం. నీళ్ళు మంచిగా ఉండటంలేదని వాపోతున్నారు. పాఠశాల ప్రహరిగోడ కూలిపోవడంతో కుక్కలు, పందులు, పశువులు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. వర్షపు నీరు పాఠశాల ఆవరణలో నిలవడంతో దోమల విజృంభణ తీవ్రంగా ఉంది. సుమారు ఏడాదిన్నర క్రితం టాయిలెట్ల నిర్మాణం కోసం రూ.7.65 లక్షలు మంజూరయ్యాయి. సగం వరకు నిర్మాణ పనులు చేసి కాంట్రాక్టరు అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అవి ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. స్వావెంజర్స్ లేక పాఠశాలలో ఎక్కడ చూసిన చెత్తచెదారం దర్శనమిస్తోంది. మధ్యాహ్న భోజన నిర్వహకులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- మంబాపూర్ జడ్‌పి హైస్కూలుపై నిర్లక్ష్యం
- టాయిలెట్లకు రూ.7.65 లక్షలు మంజూరు
- అసంపూర్తిగా పనులు వదిలేసిన కాంట్రాక్టర్
- 18 నెలలుగా విద్యార్థుల అవస్థలు
- ప్రహరీ గోడ కూలినా పట్టించుకునే దిక్కులేదు
- ఆవరణలో పందులు, పశువుల స్వైరవిహారం
- స్వీపర్ లేక ఎక్కడ చెత్త అక్కడే దర్శనం
- మధ్యాహ్న భోజన నిర్వహకులకు బిల్లులు పెండింగ్
- నిరుపయోగంగా మిషన్ భగీరథ
- తాగునీటి కోసం తప్పని ఇబ్బందులు

## అందుబాటు ధరల్లో ఫ్లాట్ల విక్రయం

**రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ విపి.గౌతమ్**

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** దిగువ, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో స్వగృహ ఇళ్ల ధరలు ఉన్నాయని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ కార్యదర్శి-రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎండీ విపి.గౌతమ్ తెలిపారు. మేడ్చల్ జిల్లా పోచారంలోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల సముదాయాన్ని ఆశాఖ అధికారులు సి.భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలతో కలిసి బుధవారం సందర్శించారు. సముదాయాల్లో పెండింగ్ పనులు, సౌకర్యాల కల్పన, నిర్వహణను ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


సద్భావనా టౌన్‌షిప్ సముదాయాన్ని పరిశీలిస్తున్న హౌసింగ్ కార్యదర్శి గౌతమ్

ఈసందర్భంగా ఎండీ గౌతమ్ మాట్లాడుతూ దిగువ, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేందుకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను వేలం విధానంలో కాకుండా, నిర్ణీత ధర నిర్ధారించి లాభాపేక్ష లేకుండా మార్కెట్ ధరలకంటే తక్కువగా విక్రయిస్తున్నామని తెలిపారు. ఫ్లాట్లలో అల్మారాలు, కబోర్డులు కూడా నిర్మితమైన రెడి టు ఆక్యుపైగా ఉన్న ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు ప్రజలకు మంది అవకాశం ఉందని, 13 నుంచి 16 లక్షల రుపాయల్లో సింగిల్ బెడ్ రూమ్, 19 నుంచి 22 లక్షలలో డబుల్‌బెడ్‌రూం ఫ్లాట్లు బహిరంగ మార్కెట్‌లో ఎక్కడా లభించవన్నారు. ఫ్లాట్ విస్తీర్ణం ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించామని, అదే ప్రైవేటు సంస్థలైతే ఇందుకు అదనంగా మరో 20 నుంచి 30 శాతం అదనంగా విస్తీర్ణానికి ఖరీదు కడతారని పేర్కొన్నారు. రాజీవ్ స్వగృహ లాభాపేక్షమైన సంస్థ కాదనీ, వాస్తవ విస్తీర్ణంలోని కట్టడపు విస్తీర్ణాన్ని మాత్రమే పేర్కొంటున్నామని ఎండీ వివరించారు. పోచారం సద్భావనా టౌన్‌షిప్‌లో ఇప్పటికే దాదాపు వెయ్యికి పైగా కుటుంబాలు నివసిస్తున్నారని, సింగిల్ బెడ్‌రూమ్ 255 ఫ్లాట్లు, డబుల్‌బెడ్‌రూమ్ 340 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని కూడా లాటరీ విధానంలో కేటాయిస్తామని, గతంలో ఎవరికి ఏఫ్లాట్ కేటాయించాలనే దానిని లాటరీ నిర్ధారించేవారని, కానీ ఈసారి ఒకే ధరఖాస్తుతో కొనుగోలుదారులు తమకు నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఈఫ్లాట్లను ప్రత్యేకంగా మధ్యతరగతి, దిగువ తరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకునే నిర్మించినందున, వారి సౌలభ్యం కోసం ప్రాజెక్టు టౌన్‌షిప్‌లోనే ఆసక్తి ఉన్న వారికి బ్యాంకు లోన్లు ఇచ్చేలా ఆయా బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ వారి కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎండీ గౌతమ్ తెలియజేశారు. పోచారం ప్రాంతంలోనే వివిధ ఉద్యోగ సంఘాలు, కోఆపరేటివ్ సొసైటీలు, ఇతరత్రా సంస్థలు ఏకమొత్తంగా కొనుగోలు చేసేలా రూఫ్ పూర్తి అయి, గోడల వరకు నిర్మితమైన టవర్లను కూడా విక్రయిస్తున్నామన్నారు. వీటిని కొనుగోలు చేయడానికి దాదాపు 20 గ్రూపుల వరకు ముందుకు వచ్చాయని చెప్పారు. స్థానికంగా టౌన్‌షిప్‌నకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే అంశంపై అధికారులతో మాట్లాడుతానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అన్ని సదుపాయాలతో నిర్మితమైన పోచారం రాజీవ్‌స్వగృహ టౌన్‌షిప్‌లో మార్కెట్ కంటే తక్కువగా అందుబాటులో ఉండే ధరలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎండీ కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కళారూపాల ద్వారా చైతన్యం

**నవాబుపేట జూలై 23,ప్రభాతవార్త :** మానవజన్మ అత్యంత విలువైనదని దానిని జీవితకాలం అనుభవించేందుకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పుండ్లిక్ హితవు పలికారు. రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాలు, తదితర అంశాలపై పోలీసు కళాబృందంచే అవగాహన ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదలు హృదయవిదారకంగా చోటుచేసుకుంటున్నాయని వాటిని స్వచ్ఛందంగా అరికట్టడం మనందరి బాధ్యతని పిలుపునిచ్చారు. బంగారు భవితను చేజేతుల నాశనం చేసుకోకూడదని హితవు చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో నేటికి మూడ నమ్మకాలను నమ్ముతూ పాటిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యువత దేశ సంపదని కొనియాడారు. యువత సహరించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. వానలు కురుసినప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రతగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యంగా విద్యుత్ స్థంభాల పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా అధిక వానలు కురిసినపుడు ఇబ్బందులకు గురైతే పోలీసుల సహాయం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని వెంటనే సమాచారం అంధించి సహాయం పొందాని సూచించారు. ఉధృతంగా ప్రవహించే వాగులను దాటలని దుస్సహసం చేకూడదని పరిస్థితులను అంచనా వేసుకుని ముందుకు సాగాలని సూచించారు. పారుతున్న వాగుల వద్ద బ్రిడ్జిలపై నుండి వాన నీరు అధికంగా పారుతున్నప్పుడు వాహనాలను దాటించకూడదని చెప్పారు. వాహనాలకు ఉన్న చక్రాలకు గాలితో నిండి ఉన్న టైర్లు ఉంటాయని అవి నీటిపై తేలికగా మారి వాహనాల ఉనికిని కోల్పోయి ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు.

## బిజెపి ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డి


ప్రభాకర్‌రెడ్డి

**నవాబుపేట జూలై 23,ప్రభాతవార్త :** బిజెపి మండల కమిటీలో మండల పరిధిలోని ఎత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన యువనాయకుడు ఫత్తేపూరం ప్రభాకర్‌రెడ్డికు స్థానం కల్పించారు. జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌డ్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శిగా నిమించినట్లు మండల అధ్యక్షుడు చంద్రకాంత్ తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలను అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా వ్యవహరించాలని కోరారు.

## ఆర్‌టిసి వరంగల్ ప్రత్యేక టూర్ ప్యాకేజీని వినియోగించుకోండి : డిఎం

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** శని, ఆదివారాలల్లో ఆర్టీసీ కాళేశ్వరం, వరంగల్ ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందిస్తుందని ఉప్పల్ డిపో మేనేజర్ హెచ్.శ్రీనివాస్, సహాయ మేనేజర్ రోహిణిలు తెలిపారు. ఘట్‌కేసర్‌లో బుధవారం డిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పల్ డిపో నుంచి కాళేశ్వరం, వరంగల్ తదితర పర్యాటక, దైవక్షేత్రాలకు సెలవు దినాల్లో ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ఉదయం 5 లేదా 6 గంటలకు బస్సులో బయలుదేరి తిరిగి రాత్రి 11 గంటల వరకు వచ్చేలా ఒక రోజు టూర్ ప్యాకేజీలు అందిస్తున్నామని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాళేశ్వరానికి ఒకరికి రూ.1,200లు, పిల్లలకు రూ.700లు, వరంగల్ ప్యాకేజీలో రామప్ప, లక్నవరం, భద్రకాళీ దేవాలయం, వెయ్యిస్తంభాలగుడి, స్వర్ణగిరి ఉంటుందని ఒకరికి రూ.900లు, పిల్లలకు రూ.450లు, యాదాద్రికి ఒకరికి రూ.500లు, పిల్లలకు రూ.300లు బస్సు చార్జ్ ఉంటుందని, వేములవాడ, అరుణాచలం, జోగులాంబ తదితర పర్యాటక, పుణ్యక్షేత్రాలకు ఉప్పల్ డిపో నుంచి ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఉన్నాయని తెలిపారు.వివరాలకు 8096668766 సెల్ నంబ ర్‌కు సంప్రదించాలని డిఎం సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఎఇ

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** వర్షాకాలం దృష్ట్యా చేపడుతున్న మరమ్మత్తు పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మల తొలగింపు పనుల కారణంగా గురువారం పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఘట్‌కేసర్ టిజిఎస్‌పిడిసిఎల్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి 11 కొండాపూర్ ఫీడర్, ఎజిఎల్ ఫీడర్స్ పరిధిలోని కొండాపూర్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు, 11 కెవి యంనంపేట్ ఫీడర్‌లోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు, 11 కెవి డానో ఫీడర్‌లోని కెవిఎల్‌ఆర్‌నగర్, యంనంపేట్, ఘణాపూర్ పరిశ్రమలకు ఉదయం 10 గంటల నుంచి 10:30 గంటల వరకు, 11 కెవి భాలాజీనగర్ ఫీడర్‌లోని బాలాజీనగర్‌లో ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి అవుషాపూర్ ఫీడర్‌లోని అవుషాపూర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

**రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జులై23) :** పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర చారి, మహిళా ఉపాధ్యక్షురాలు ఫాతిమా, కార్యదర్శి ఎల్సిబా కోరారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారి సుశీందర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన అన్ని సబ్జెక్టుల పుస్తకాలను వెంటనే అందజేయాలని వినతిపత్రంలో కోరారు. విద్యార్థులను ఎఫ్ఎఎన్ పరీక్షలకన సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా చేపట్టిన డిప్యుటేషన్‌కు సంబంధించి రెండేళ్లలో పదవీ విరమణ పొందే ఉపాధ్యాయులను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. మే, జూన్ నెలలో జరిగిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఐదు రోజుల సంపాదిత సెలవులను మంజూరు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో తెలుగు పండితులను నియమించి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.


ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

## ప్రెస్ అకాడమీ తీరుపై పాత్రికేయుల నిరసన

**రంగారెడ్డి అర్బన్, జూలై 23,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తున్నారని రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో అకాడమీ చైర్మన్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ఒక యూనియన్ కు ఆపాదిస్తూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అదేవిధంగా కొంతమంది జర్నలిస్టులను మాత్రమే పిలుచుకొని వారికి అనుకూలంగా ఉన్నవారితో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్ జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజన సంఘ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.5 లక్షలు విరాళం

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో నిర్మిస్తున్న లాల్‌బహుదూర్ స్మారక యువజన సంఘం భవనం నిర్మాణానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి రూ.5 లక్షలు విరాళంగా అందజేశారు. రైల్వేవంతెన పక్కన శిథిలావస్థలో ఉన్న సంఘం కార్యాలయాన్ని కూల్చివేయగా ఇటీవల నూతన భవనాన్ని నిర్మించేందుకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టారు. పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎల్‌బి స్మారక యువజన సంఘం భవనానికి తన వంతుగా రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన మేరకు బోయిన్‌పల్లిలోని ఆయన నివాసంలో సంఘం అధ్యక్షులు చేపూరి బ్రహ్మాంచారికి రూ.5 లక్షల నగదును మల్లారెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు మేకల నర్సింగ్‌రావు, దీకొండ రఘు, సంఘ సభ్యులు కొన్నె శంకర్‌గౌడ్, భోగ అర్జున్, కృష్ణారెడ్డి, అంజయ్య, బచ్చు నగేశ్‌కుమార్ గుప్తా, అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగదేవతకు బోనం

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో నాగదేవత దేవాలయం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. వంజరివాడలో అమ్మవారి ఆలయాన్ని సాల్వేరు రమేశ్ (బొట్టు రమేశ్) ఆధ్వర్యంలో పునర్నిర్మాణం చేసి ప్రారంభించారు. ఆలయానికి రంగులు వేసి మామిడి తోరణాలు, పూలతో అలంకరించి పుట్టకు పూజలు చేశారు. అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య రమేశ్ దంపతులు అభిషేకం, అర్చన తదితర పూజలు చేసిన అనంతరం బోనంతో నైవేద్యం సమర్పించారు. స్థానికులు అధిక సంఖ్యలలో వచ్చి నాగదేవత, ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని పూజలు జరిపారు. ఈసందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు 23 కంప్యూటర్ల పంపిణి


ఎంఇఒ కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**దుద్యాల్, జూలై 23, ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు 23 కంప్యూటర్ల ు పంపిణీ చేసినట్లు ఎంఈఓ విజయ రామారావు తెలిపారు. ఏఐ ఆధారిత పాఠ్యాంశ బోధన, వె ుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కొరకు కాడ ప్రత్యేక నిధుల ద్వారా విద్యార్థుల సంఖ్య ను బట్టి కంప్యూటర్ల ు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దుద్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు వెంకటయ్య, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నాం


బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డితో భేటీ అయిన ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు శ్రీకాంత్

**దుద్యాల్, జూలై 23, ప్రభాతవార్త:** మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి సహకారం అందించాలని ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ ను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన ను కలిసి మండలంలో పార్టీ స్థితిగతులపై చర్చించారు. బిజెపి అత్యధిక స్థానాలు గెలిచేటట్లు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయడానికి జిల్లా అధ్యక్షుడిగా సహకారం అవసరమని పేర్కొన్నారు. మండలంలో బిజెపి జెండా ఎగురవేద్దామని అందుకు నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చినట్లు శ్రీకాంత్ తెలిపారు. బిజెపి నేతలు శివకుమార్, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిల్లు ఆమోదం కోసం కలిసి రావాలి

**కద్తాల్, జూలై 23, ప్రభాత వార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం త్వరగా ఆమోదించేలా అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదంలో జాప్యం చేస్తుందని ఆయన విచారణ వ్యక్తం చేశారు. కద్తాల్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీ బిల్లును అడ్డుకునేవారు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని తెలిపారు. తెలంగాణకు చెందిన కు చెందిన కొందరు బిజెపి నాయకులు బీసీ రిజర్వేషన్ల విషయంలో అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై 23 :** మండల పరిధిలోని విఠ్యాల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ శారద నెహ్రూ తెలిపారు. 300 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ మొయినోద్దీన్, రాములు, శంకర్, నర్సింలు, రవీందర్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కిరణ్ బూనేటి డిమాండ్**

**పరిగి, జులై 23, ప్రభాతవార్త :** భారతీయ జనతా కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకత్వ సూచనల మేరకు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుమారుతీ కిరణ్ బూనేటి, బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన రైతు హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందని, రైతు హామీలను వెంటనే అమలు చేయాలని, వికారాబాద్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ లింగ్య నాయక్ కు మెమోరాండం అందజేశారు.. మారుతీ కిరణ్ బూనేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినా, హామీలను నెరవేర్చకుండా రైతులతో చెలగాటం ఆడుతుందన్నారు.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కేవలం 60 శాతం మందికి మాత్రమే చేసి, మిగతా 40 శాతం మందికి నష్టాన్ని మిగల్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా డిప్యూటీ కలెక్టర్ లింగ్య నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

## బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలి

**కొడంగల్, జూలై 23ప్రభాతవార్త :** బదిలీలు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ విడుదల చచేసి బదిలీలతో కూడిన పదోన్నతులను చేపట్టాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు.బుధవారం దౌల్తాబాద్ మండలంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పదోన్నతుల కోసం ఎదరుచూసే ఉపాధ్యాయులు ఎందరో పదవి విరమణ పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోరెండో పీఆర్సీ గడువు ముగిసి నేటికి రెండేళ్ళు పూర్తి కావడంతో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉపాధ్యాయులను,ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉషన్న, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు

## సింహ గర్జన సభను జయప్రదం చేయండి

**పెద్దేముల్, జులై 23, ప్రభాతవార్త:** ఆగస్టు 13న హైద్రాబాద్‌లో నిర్వహించే వృద్దుల, వికలాంగుల, వితంతువుల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని యంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు, పెద్దేముల్ మండల ఇంచార్జ్ పులుసుమామిడి నర్సిములు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దేముల్ మండలం ఇందూరులో ఆయన మాట్లాడుతూ వృద్దుల, వితంతువులకు రూ,4వేలు, వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 2న కోడంగల్ నియోజకవర్గంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణ మాదిగ రానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జే.మొగులప్ప, అనిల్‌రాజు, వెంకటేష్, శ్యామమ్మ, బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఆషాఢ బోనాలు


పోతురాజు వేషదారణలో చిన్నారుల ప్రదర్శన దృశ్యం

**పెద్దేముల్, జులై 23, ప్రభాతవార్త:** ఆషాడ మాసం చివరి రోజును పురస్కరించుకొని బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ శిశుమందిర్ హెడ్ మాస్టర్ కిష్టప్ప, ఉపాధ్యాయ బృందం అధ్వర్యంలో విద్యార్థులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు వేషదారణలో, విద్యార్థినీలు బోనాలు ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ర్యాలీగా బయలుదేరారు. గ్రామంలోని గ్రామదేవత ఊరడమ్మ ఆలయం చుట్టు ప్రదక్షిణలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళతో ర్యాలీగా విద్యార్థులు బయలుదేరడంతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది. చిన్నారులు వివిద వేషదారణలతో చేసిన నాట్యాలు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## రెవెన్యూ డివిజన్‌కు కొడంగల్ అన్ని విధాల అర్హమైనది

**కొడంగల్, జూలై 23 ప్రభాతవార్త :** అన్ని అర్హతులు ఉన్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సీపీఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ ప్రజల వలసలను అపేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజలు ముంబాయి,హైద్రాబాద్ లాంటి పట్టణాలకు వెళ్ళి జీవనోపాధి కొనసాగిస్తునానరని ఇక్కడే ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకురావాలన్నారు.అంతేగాక యువత ఉద్యోగాలు సాధించేందుకు కొడంగల్‌లో కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.నారాయణపేట్,కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి నీరు అందించేందుకు కృషిచేయాలన్నారు.ఈ ప్రాంతంలో యువకులకు క్రీడలు ఆడేందుకు గాను మినీ స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు.కొడంగల్ ప్రజలకు గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేలా కృషి చేయడంతో పాటు కొడంగల్ నియోజకవర్గ కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని రోరారు.

## హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

**నందిగామ, జూలై 23 ప్రభాతవార్త :** నందిగామ మండలం మజీద్ మామిడిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు చేశారు. ఈ పూజలో మాజీ ఎంపీ ఎం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జినుగుంట్ల నవీన్ గౌడ్, చీకూర్తి సుదర్శన్, రాజలింగం, మధుసూదన్ గౌడ్, బిక్షపతి, సతీష్, సీతారాం, చిందం నరసింహులు, ఆవుల మంద శివశంకర్ తదితరులు ఉన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## షాదీఖానాను యధాస్థానంలోనే నిర్మించాలని వినతి

**కొడంగల్, జులై 23 ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోనితాండూర్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోగల షాదీఖానా(ఉర్దుఘర్)ను యధాస్దానంలో నూతనంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ గుల్షన్ కోరారు. ఈ మేరకు బుధవారం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని స్దానిక తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షాదీఖాన స్దానంలో కుట్టు శిక్షణ కేంద్రం, స్కిల్స్, కంపుర్యటర్ తదితర కకోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హఫీజ్ కరీం, సయ్యద్ ఇసాక్ పాషా, ఎండీ.సర్తాజ్ హుస్సేన్, షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.ముర్తుజా, ఎండీ.అజర్, ఖలాదు, షన్వాజ్, ఏజాజ్, షేక్ అహ్మద్, సయ్యద్ మహముద్, ఎండీ.ఇబ్రహీం, మొహమ్మద్, ఎండీ.అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా ఉండాలి

**టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంచెంద్రయ్య**

**కోట్‌పల్లి, జూలై 23, ప్రభాతవార్త;** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంచెంద్రయ్య అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల కమిటీ అధ్వర్యంలో ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలను సవరించి 40, మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచార్ ఉండేలా చూడాలని ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశ పెట్టి బడి ఈడు పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, మండల కమిటీ సభ్యులు యాదయ్య, నరేష్, సీనియర్ నాయకులు జయనందం, తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## వరద ప్రవాహం ఉన్న వంతెనలు దాటకండి

**దుద్యాల్, జూలై 23, ప్రభాతవార్త:** 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున లోతట్టు ప్రాంతాలలో, చెరువులు కుంటలకు దగ్గరలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుద్యాల ఎస్సై యాదగిరి తెలిపారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్ లు రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స ఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, పోలీసు వారికి సహకరించాలని సూచించారు. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.